www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 21 జూన్ 2023
5



పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 26 వార్డులో కౌన్సిలర్ చిట్టూరి సతీష్, కౌన్సిలర్లు మారిశెట్టి సత్యనారాయణ, మెండి భవాని ముళ్లే, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ లతో కలిసి పారిశుధ్య పనులను తనిఖీలు నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ తదితర విషయాలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాణి మాట్లాడుతూ ఇంటి నుంచి సదరు సేకరించకపోవడం, డంపింగ్ యార్డ్ నుంచి చెత్త తరలించకపోవడం తదితర సమస్యలను శానిటేషన్ కార్యదర్శికి తెలియజేస్తే సమస్య పరిష్కారి స్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, అసిస్టెంట్ ఇంజినీర్ కెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటయ్యేనా ?

- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు
- సమస్య పరిష్కారానికి పాలకులు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

పి.గన్నవరం నియోజకవర్గానికి దశాబ్దాల తరబడి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు నోచుకోలేదు. నియోజకవర్గ కేంద్రమైన పి.గన్నవరం కేంద్రంగా అగ్నిమాపక కేంద్రం ఆవశ్యకతను ఏళ్ల తరబడి ప్రజలు పాలకులకు గుర్తు చేస్తూనే ఉన్నారు. ఈ మండల పరిధిలో సుమారు 21 గ్రామాలు ఉన్నాయి. వీటిలో ఎక్కువగా లంక గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో ఏ ప్రాంతంలో నైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే సుదూర ప్రాంతంలో ఉన్న అగ్నిమాపక కేంద్రాలైన అమలాపురం, కొత్తపేట, రాజోలు, కేంద్రాలపై ఆధార పడాల్సి వస్తోంది. ఈ చుట్టు పక్కల ఏ ప్రాంతంలోనైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఈ కేంద్రాల నుంచి అగ్నిమాపక శకటాలు వచ్చేసరికి సర్వం అగ్నికి ఆహుతి అయిపోతుంది. దశాబ్దం క్రితం 2012లో అగ్నిమాపక కేంద్రం మంజూరు అయిందని పాలకులు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కార్య రూపం దాల్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం గత ఏడాది అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ఆమోద ముద్ర వేయడంతో ఆర్థికపరమైన అనుమతులు లభించినా కార్యాచరణ సాకారం కాలేదు.

గుర్తించిన స్థలం అప్పగించాలి

పి.గన్నవరం అంబాజీపేట ఆర్‌అండ్‌బి రహదారిలో పోతవరంలో 12 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల ఉన్నతాధికారులు పరిశీలించారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చూసిన స్థలం అగ్నిమాపక శాఖకు అప్పగించాల్సి ఉంది. భవన నిర్మాణమునకు ప్రభుత్వం రూ.1.20 కోట్లు మంజూరు చేసింది. సిఎస్ఆర్ నిధులు రూ.36 లక్షలతో అగ్నిమాపక శకటం అందుబాటులోకి రానుంది. ఈ స్థలంలో ఎపి పోలీస్ హౌసింగ్ బోర్డ్ ద్వారా భవనం నిర్మించాల్సి ఉంది.



పోతవరంలో అగ్నిమాపక కేంద్రానికి కేటాయించిన స్థలం

అనుమతులు ఉన్నా...జాప్యం

పి.గన్నవరంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు అన్ని అనుమతులున్నా శాఖాపరమైన చర్యలు పూర్తి చేయక ఎందుకు కాలయాపన చేస్తున్నారో అవగతం కావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ నాలుగు మండలాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో దీర్ఘకాల సమస్యను పరిష్కరిస్తామంటూ అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీలు ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నాయి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ సమస్య పరిష్కారంపై దృష్టి సారించక విమర్శిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆస్తి నష్టం తగ్గించవచ్చు



ఏ ప్రాంతంలోనైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే సుదూర ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలు వచ్చేసరికి సర్వం అగ్నికి ఆహుతి అయిపోతోంది. ఆస్తి నష్టం ఎక్కువగా సంభవిస్తుంది. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు అయితే చాలావరకు అగ్ని ప్రమాదాల నుంచి ఆస్తి నష్టం తగ్గించవచ్చు.

- ఎ. ప్రియదర్శిని, బిజెపి, ఎంపిటిసి-1, ఉడిమూడి గ్రామం

పూర్ణానంద ఆశ్రమాన్ని మూసివేయాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-అమలాపురం



సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

విశాఖపట్నంలో స్వామి పూర్ణానంద ఆశ్రమాన్ని తక్షణమే మూసివేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని యుటిఎఫ్ హోం నందు ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాజాగా విశాఖపట్నంలో స్వామి పూర్ణానంద మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారం చేసిన ఘటన వెలుగులోకి రావడం పై ఆమె మండిపడ్డారు. ఒక అనాథ బాలికను లైంగికంగా వేధించడం దారుణం అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం, గంజాయి లభిస్తున్నాయని ప్రభుత్వం వాటిని నిరోధించడంలో విఫలమైందని ఆమె అన్నారు. ఇటువంటి పదార్థాలు తీసుకున్నప్పుడే పురుషులు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో జీప్ జాతా

జులై 4న మానుకొండ సూర్యవతి వర్ధంతి సందర్భంగా ఐద్వా కమిటీ సభ్యులతో ఒకరోజు తరగతులు ఏర్పాటు స్థానిక కళాశాలలో పాఠశాల్లో గ్రామాలు, పట్టణాల్లో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఐద్వా కార్యదర్శి నాగ వరలక్ష్మి తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు జులై 28 నుంచి ఆగస్టు 26 వరకు మహిళా పోరు యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జీప్ జాతాలు రెండు బందాలుగా నిర్వహించినట్లు నాగ వరలక్ష్మి తెలిపారు. ఆదివారంతో అమలాపురం జిల్లాకి జీప్ జాతా ఒకరోజు వస్తే 6 రోజులు జిల్లా వ్యాప్తంగా జీప్ జాతా నిర్వహిస్తామని మండలాలకి ఒక ఒక మద్యం షాపు ఉండాలని ఐద్వా డిమాండ్ చేస్తుందని నాగ వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎండి అమీదునిషా, ఐద్వా జిల్లా కార్యదర్శి నాగ వరలక్ష్మి ఐద్వా నాయకులు ఆర్. సుశీల, సుధారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న తీరును రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ మంగళవారం పరిశీలించారు. కె.గంగవరం మండలంలో గల బట్లపాలిక పంచాయతీ పరిధిలోని కావూరి వారి పేట గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నాడు- నేడు పనులపై సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్అధికారులను ఆదేశించారు. స్కూల్లో వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులు మంత్రికి వివరించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తహశీల్దార్‌ను మంత్రి ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రోజు వారి మెనూ గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ స్కూల్ పక్కనే పాడైపోయిన పాత బిల్డింగును పూర్తిగా తొలగించి పిల్లలకు ఆడుకునే విధంగా ఆట స్థలాన్ని రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం గ్రామంలో గడప.. గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కె.గంగవరం మండల అధ్యక్షులు పంపన నాగమణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల్లో విద్యార్థులతోమాట్లాడుతున్న మంత్రి వేణు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట మండలం కొత్తపేట-3 గ్రామ సచివాలయం పరిధిలోని నాయుడుగారి మిల్లు, బాంక్ కాలనీ ప్రాంతాల్లో మంగళవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని చిర్ల సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై జగ్గిరెడ్డి తెలుసుకున్నారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** వైసిపి ప్రభుత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం గంగలకుర్రు అగ్రహారం గ్రామ సచివాలపరిధిలోని గడప..గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎంఎల్ఎ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, మండల అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, ఎంపిటిసి విత్తనాల దుర్గా భవాని, మట్టపర్తి చంద్రశేఖర్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గడప..గడపకూ కార్యక్రమంలో కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం


ద్రాక్షారామ పిహెచ్‌సిలో కుష్టు వ్యాధిపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలెంటీర్లకు వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈనెల 26 నుంచి జూలై వరకూ 20 రోజుల పాటు ఒక ఆశ, ఒక వాలంటీర్ ఒక టీమ్ గా మొత్తం 34 టీంలు ఇంటింటి సర్వే చేసి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికత్స అందిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో డిపిఎంఒ ఎం.వెంకటేశ్వర రావు, నోడల్ పర్సన్ గంగాధర్, సిహెచ్ఒ వీర వేణి, కె.గోవిందబాబు, సుబ్బలక్ష్మి వరలక్ష్మి పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయంపై హర్షం

ప్రజాశక్తి-కొత్తపేట

హత్యకు గురైన బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలపాటి వారి పాలెం గ్రామానికి చెందిన ఉప్పలపాటి అమర్నాథ్ కుటుంబాన్ని మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పరామర్శించి రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించడంపై పలువురు బిసి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం జిల్లా టిడిపి గౌడ సాధికారిక కన్వీనర్ మిద్దె ఆదినారాయణ, మండల బిసి సెల్ అధ్యక్షులు కముజు వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు అధికమైపోయాయని బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం బాధ్యత వహించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ జక్కంశెట్టి చంటి, యల్లమెల్లి జగన్మోహన్, రెడ్డి తాతాజీ, మట్ట పండు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పాఠశాలల్లో జగనన్న ఆణిముత్యాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల పాఠశాలల్లో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం మంగవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాలు అందజేశారు. **ఆలమూరు** జొన్నాడ ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి స్కూల్ మొదటి బహుమతి పొందిన టివి.శ్రావ్యకు రూ.3 వేలు, రెండోవ బహుమతిగా సిహెచ్.నేహా భాను, రూ.2 వేలు, మూడోవ బహుమతి వై.అనూష రూ.1,000 లతో పాటు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్‌తో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.దొరబాబు, సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ద్రాక్షారామ లో గల గురుకుల పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్య క్రమం నిర్వహించారు. ఎంపిపి అంబటి భవాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆదివారపుపేట గ్రామ సర్పంచ్ దొరబాబు, ద్రాక్షారామ సర్పంచ్ శ్రీమతి కొత్తపల్లి అరుణ ప్రసంగించారు. టెన్త్ ఫలితాల్లో పాఠశాల మొదటి స్థానాల్లో జె.రాకేష్ 549 మార్కులు సాధించి గోల్డ్ మెడల్ రు. 3 వేలు, ద్వితీయ స్థానం హేమామహేష్ 538, రజితం, రూ. 2 వేలు నగదు. తతీయ స్థానంలో బి.ఎన్నోష్ 529 మార్కులు సాధించి కాంస్య పతకం, వెయ్యి రూపాయల నగదు, బహుమతులు బహుకరించారు. కళాశాల ప్రిన్సిపల్ వై.లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని గున్నం రాజేశ్వరి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతిలో పాఠశాల స్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలని భారతి, పలని భవ్య, తనూజ, శిరీషలకు అవార్డులు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జెడ్‌పిటిసి సభ్యులు మేర్నిడి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి కోఆప్షన్ సభ్యులు తాతపూడి ప్రసన్న కుమాం తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** వన్నె చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగ సత్యనారాయణ అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, అమలాపురం జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు తదితరులుపాల్గొని పాఠశాల లో ప్రథమ, ద్వితీయ, తతీయ శ్రేణిలో మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. **ఉప్పలగుప్తం** పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్యేనన్న దఢ సంకల్పంతో ప్రభుత్వం విద్యకు అనేక ప్రోత్సాహకాలను ఇస్తుందనిఅన్నారు. చల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఆ పాఠశాలలో పిఎంసి చైర్మన్ జి. దుర్గాప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ద్రాక్షారామ గురుకుల పాఠశాల్లో బహుమతి అందజేస్తున్న ఎంపిపి భవాని



పరిశీలిస్తున్న సర్పంచ్ అరుణ కుమారి

డ్రెయిన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కామనగరువు పంచాయతీ పరిధిలోని కరక్కాయ పేటలో జరుగుతున్న డ్రెయిన్ పనులను, పని నాణ్యతను మంగళ వారం సర్పంచ్ నక్కా అరుణకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు ఆమె పలు సూచనలు చేశారు. అనంతరం అప్పనపేట శ్మశానవాటిక మిగిలిన రోడ్డుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలపూడి భాస్కరరావు, 14 వార్డు సభ్యులు కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ పనుల పరిశీలన

ఉప్పలగుప్తం ఉపాధి హామీ అమత్ సరోవర్ పథకంలో మంజూరైన భీమనపల్లి పంచాయతీ సూదాపాలెం లోని ఊరచెరువు పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉపాధి కూలీలతో చేపట్టిన ఈ కూడికతీత పనులను మంగళవారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ పర్యవేక్షించి కూలీలకు పలు సూచనలు ఇచ్చారు. రూ.8.35లక్షల వ్యయంతో చెరువును ఆధునికరిస్తున్నామని కూలీలకు 3700 పని దినాలు కల్పిస్తున్నట్టు ఉపాధి ఎపిఒ వి.రాజామణి తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిత

విద్యార్థినికి రూ.2.లక్షల పారితోషకం అందజేసిన దాత

ప్రజాశక్తి-మండపేట



నగదుప్రోత్సాహంఅందిస్తున్నపురుషోత్తం దంపతులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని పారిశ్రామిక వేత్త, విద్యాదాత నామాల పురుషోత్తం, అనంతలక్ష్మి దంపతులు అన్నారు. మంగళ వారం ఏడిద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నిఖిత 572 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నర్సిపూడి నిఖితకు విద్యాదాత ముందుగా ప్రకటించిన విధంగా విద్యార్థిని ఉన్నత చదువుకు రూ.రెండు లక్షల నగదును అందజేశారు. పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరావుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యా దాతతో పాటు పలువురు మాట్లాడుతూ విద్యార్థినులు కఠోర దీక్ష, నిరంతర సాధనను అలవర్చుకుని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు రూ.5 లక్షల రూపాయలు నగదు బహుమతిని విద్యాదాత ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ చిలుకూరి బుజ్జి, ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకట్రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గెడ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు చంద్రమళ్ల బులివీర్రాజు, బూరుగ జానీ, బూరిగ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి యు.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా సూరిశెట్టి

ప్రజాశక్తి-మామిడికుదురు



సూరిశెట్టి బాబి

జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షునిగా మగటపల్లికి చెందిన యువ నాయకుడు సూరిశెట్టి బాబిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆయన ప్రస్తుతం రాష్ట్ర ఐటీ విభాగ కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వైసిపి వైపు మొగ్గు చూపేందుకు వారిలో చైతన్యం కలిగిస్తున్నామన్నారు. తన నియామకం పట్ల సిఎం జగన్‌కి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు, ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

సెకండ్ ఎంఇఒల నియామకం

ప్రజాశక్తి-యంత్రాంగం



ఆలమూరులో సుబ్బరాజును అభినందిస్తున్నదృశ్యం

పలు మండలాల్లో సెకండ్ ఎంఇఒలుగా పలువురు బాధ్యతలు మంగళ వారం బాధ్యతలు స్వీకరిం చారు. **ఆలమూరు** మండల నూతన ఎంఇఒ-2గా పి.వెంకట సుబ్బరాజు మంగళవారం మండల విద్యా వనరులశాఖ కార్యాలయం నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఎంఇఓ డి.మురళి సత్యనారాయణను నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయ్యారు. అయితే ఆలమూరు ఎంఇఒ-1 పోస్టు ఇంకా భర్తీ కాలేదు వెంకట సుబ్బరాజును యుటిఎఫ్ మండల శాఖ మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వైవివి. రమణ, అద్దరి శ్రీనివాసరావు, పివివిజిఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ప్రభుత్వ నియామకంలో భాగంగా మండల ఎంఇఒ-2గా సిహెచ్. వి.సోమిరెడ్డి మంగళవారం మండల విద్యా వనరులశాఖ కార్యాలయం నందు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన బిక్కవోలు మండలంలోని మందలపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ అపాయింట్మెంట్ అండ్ ట్రాన్స్ఫర్ లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఎంఇఒనాయుడు రామచంద్రరావు, పలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. **ఆత్రేయపురం** ఎంఇఒ-2 గా మహమ్మద్ పచ్చా సాహెబ్ నియమితులయ్యారు మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాహెబ్‌నకు ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎంఇఒ-1 పివి.ప్రసాదరావు అభినందనలు తెలియజేశారు. **మామిడికుదురు** మండల విద్యా శాఖాధికారి- 2 గా మోకా వెంకన్న బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మానేపల్లి హెచ్ఎం గా ఆయన పనిచేస్తూ ఇక్కడ విద్యాశాఖాధికారిగా నియమితులయ్యారు. వెంకన్నబాబు కు ఉపాధ్యాయులు, ఎంఆర్ సి సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపారు. **కాట్రేనికోన** మండల పరిధిలోని ప్రతి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం ద్వారా విద్యాభివద్ధికి కషి చేయవచ్చునని కాట్రేనికోన మండల రెండవ విద్యాశాఖాధికారి ఎమ్.వెంకట రమణ పేర్కొన్నారు. అల్లవరం మండల పరిధిలోని దేవగుప్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన్నోధ్యాయుడుగా పనిచేస్తూ పదొన్నతిపై కాట్రేనికోన మండల రెండవ విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టారు. మొదటి విద్యా శాఖాదికారి బొజ్జా రమణ శ్రీ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. వెంకటరమణకు వివిధ గ్రామాల హైస్కూల్, ఎంపిపి ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, యూనియన్ నాయకులు సిఆర్ పి లు , పలువురు కలిసి అభినందనలు తెలియ జేశారు.

నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఉపాధి హామీ చట్టం ద్వారా గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. మంగళవారం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హార్టీకల్చర్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. సమావేశములో ఎపిఒ కె.విజయ భారతి, ఇ.సి. చక్రపాణి టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

జెఇఇ అడ్వాన్స్‌డ్ ర్యాంకర్‌కు సత్కారం

ప్రజాశక్తి-కొత్తపేట

ఐఐటీ జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి ఓపెన్ కేటగిరీలో 1477, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలో 139 రాంక్ సాధించిన కొత్తపేటకు చెందిన మద్దాల వీర వెంకట మోహన్ ను ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అభినందించి సత్కరించారు. ఆయన వెంట ఎంపిపి మార్గనగంగాధర్ రావు, వైసిపి మండల కన్వీనర్ ముత్యాలు వీరభద్రరావు, ఎంపీటీసీ వేపకాయల బ్రహ్మానందం, సలాది బ్రహ్మాజీ, గోలకోట ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా జక్కంపూడి కిరణ్ పుట్టినరోజు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ పుట్టిన రోజు వేడుక అమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు పొన్నాడ సతీష్ కుమార్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి జక్కంపూడి కి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీ హరి,గన్నవరపు శ్రీను, బెహెరా రాజేశ్వరి అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిండగుదిటి శిరీష్, శెట్టిబలిజ సీనియర్ నాయకుల వాసంసెట్టి సత్యం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ దొంగ శ్రీను తదితరులు ఈ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కౌలు రైతు కార్డులు తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పొందాలని తహశీల్దార్ ఐపి.శెట్టి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాదికి ఖరీఫ్ సీజన్ సమీపించటం, కౌలు ఒప్పందాలు జరుగుతుండటంతో దరఖాస్తులు వస్తున్నాయన్నారు. మండలంలో ఈ సీజన్‌లో మొత్తం 3,538 కౌలు కార్డులు మంజూరు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించగా 786 దరఖాస్తులు స్వీకరించామన్నారు. వివరాలకు గ్రామ సచివాలయంలో వీఆర్వోలను సంప్రదించాలన్నారు.

బస్‌పాస్‌లకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆలమూరు

మండల కేంద్రంలోని సమీకృత బాలుర వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు బస్‌పాస్‌లకు గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఉన్న హాస్టల్ నుంచి కొత్తూరు సెంటర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రతిరోజు వెళ్లవలసి రావడంతో విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను హాస్టల్ వార్డెన్ వెంకటరమణ పలువురు దాతలకు వివరించారు. దీంతో సర్పంచ్ రాంబాబు స్పందించి, నగదును హాస్టల్ వార్డెన్ వెంకటరమణ, హాస్టల్ సిబ్బంది సమక్షంలో అందజేశారు.

మహిళా సమ్మాన్‌తో ఆర్థిక భద్రత

ప్రజాశక్తి-మండపేట

మహిళల ఆర్థిక భద్రతకు మహిళా సమ్మాన్ సేవింగ్స్ పథకం ఎంతో తోడ్పడుతుందని కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, రామచంద్రపురం సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎం.లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా సమ్మాన్ మేళాలో వారు మాట్లాడుతూ అధిక వడ్డీని ఇచ్చే పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో దూకి యువకుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -మామిడికుదురు

కొమరాడకు చెందిన యువకుడు చెల్లింగి నాగ ప్రసాద్ మంగళవారం పాశర్లపూడి వారధి పైనుండి వైనతేయ నదిలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా తన సిబ్బందితో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. నాగ ప్రసాద్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. తాపీ మేస్త్రీగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషంచేవాడు. ఆర్థిక పరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం పాల్పడినట్లు పలువురు భావిస్తున్నారు.

లారీని బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

లారీని బైకును ఢీకొని ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన గోపాలపురం బైపాస్ రోడ్‌లో మంగళవారం చోటు చేసుకుంది. దేవరపల్లి మండల కొత్తగూడెం గ్రామానికి చెందిన ప్రగడ భూపతి సందీప్ కుమార్, సంఘ నేటి సాయిధర్మ తేజ స్నేహితులతో కలిసి జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తున్నారు. గోపాలపురం బైపాస్ రోడ్డులో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వీరి బైకు ఢీకొట్టడంతో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.

మందుబాబుల తోపులాట ఒకరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

అధికంగా మద్యం సేవించిన ఇద్దరు మందుబాబుల మధ్య తోపులాట ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుంది. కోరంగి ఎస్ఐ పిశ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యానాం కురసంపేట గ్రామానికి చెందిన నిమ్మకాయల సురేష్ (48) జార్జిపేట నివాసి దాసరి నాగరాజు యానాం సరిహద్దులో పాత వంతెన సమీపంలో కూర్చుని మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరూ వెటకారాలు ఆడుకుంటూ తోసుకోవడంతో సురేష్ అదుపు తప్పి వెనక్కి పడి పోయాడు. ఈ ఘటనలో సురేష్ తలకు తీవ్ర గాయం అయింది. స్థానికులు హుటాహుటిన యానం జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. సురేష్‌కు భార్య, ముగ్గురు సంతానం. మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మద్యం బాటిల్స్ స్వాధీనం

ప్రజాశక్తి-గోపాలపురం

బైకుపై మద్యం బాటిల్స్ తరలిస్తున్న ఇద్దరురిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్ సీజ్ చేసినట్లు సిఐ డి.సుధ తెలిపారు. గోపాలపురం శివారులో కోడిగుడ్ల అట్ల ఫ్యాక్టరీ వద్ద కొత్తపల్లి కుమార్ రాజేష్, దొండ్రు మంగరాజు నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిల్స్ తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, పుష్ప, గిరిబాబు పాల్గొన్నారు.

యానాం వార్తలు


గవర్నర్ తమిళ్‌సైతో మాట్లాడుతున్న స్పీకర్, ఎంఎల్ఎ

హైవేలో మద్యం దుకాణాలు మూసివేయాలి

ప్రజాశక్తి - యానాం

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యానాం పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ్‌సై సౌందర్య రాజన్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం స్పీకర్ సెల్వంతో కలిసి గవర్నర్ తమిళ్‌సైకు పలు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ యానాంలో విచ్చలవిడిగా మద్యం దొరకడం వల్ల అతిగా తాగుడికి బానిసై వందలాది అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. యానాంలో మద్యం దుకాణాల పర్మిట్లు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గించాలని కోరారన్నారు. ఇప్పటికే పుదుచ్చేరికి సంబంధించి సుప్రీంకోర్టు జాతీయ రహదారుల్లో 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండకూడదని ఆదేశించిందన్నారు. తక్షణమే యానాంలో దుకాణాలు తొలగించాలన్నారు. మూతపడిన రీజెన్సీ పరిశ్రమ, ఇతర ఫ్యాక్టరీలను తెరిపించి యానాంలో ఉన్న కార్మికులను, నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారన్నారు.

యానాం మీదుగా పవన్ కల్యాణ్ రోడ్‌షో

ప్రజాశక్తి - యానాం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ వారాహి యాత్రను ముగించుకుని యానాం బైపాస్ మీదుగా ముమ్మిడివరం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బైపాస్ జంక్షన్ యానాం ముఖ ద్వారం వద్ద రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేశారు. హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి అభిమానులు ఆయన కోసం ఎదురు చూశారు. పవన్ కళ్యాణ్ రాకతో అభిమానుల్లో సందడి వాతావరణం నెలకొంది.

డ్రైన్‌ల నిర్వహణపై ఎంఎల్ఎ ఆగ్రహం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపాల్టీలో డ్రైన్‌ల నిర్వహణ అస్తవ్యస్తంగా అధ్వానంగా ఉందని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రానున్న కాలంలో పరిష్కరించేందుకు వీలుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళుతున్నట్టు తెలిపారు. సామర్లకోట పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఐదు తూముల వరకు మేజర్ డ్రైన్ పూడికతో నిండిపోగా మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా వైసిపి పాలనలో తమ పార్టీ ప్రతిపక్షంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తుందన్నారు. దారిలో భాగంగానే ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ప్రజలకు వెళ్లి సమస్యలను గుర్తించి వాటిపై ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దానికిగాను రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి ఐదుగురు ఇన్‌ఛార్జిలను వాటిపై నియమించినట్లు చెప్పారు. తనకు వచ్చిన జోన్‌లో భాగంగా 34 నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఆ నియోజకవర్గాలన్నిటిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నివేదిక తయారు చేయనున్నట్లు చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమాన్ని జులై ఆరో తేదీన చేపడుతుండగా దానికి తగిన ఏర్పాట్లు ఇప్పటికే పార్టీ నుంచి చేస్తున్నట్టు చెప్పారు. ఇదిలా ఉండగా సామర్లకోట పట్టణం అంతటి నుంచి వచ్చే వ్యర్థ, మురిగి జలాలు ఏలేరు డ్రైన్‌లో కలిసేందుకుగాను ఇటీవల తుపాను కారణంగా మేజర్ డ్రైన్‌లో చెట్లు విరిగిపడి నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉండగా వాటిని తక్షణమే తొలగించాలని, దానిపై నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఎంఎల్ఎ డిమాండ్ చేశారు. సామర్లకోట - పెద్దాపురం పట్టణాలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న గోదావరి కాలువలో పలు గ్రామాలకు చెందిన డ్రైనేజీ, వ్యర్థ జలాలు కలుస్తూ ప్రమాదకరంగా మారుతున్నందున వాటిని అరికట్టాలన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో గోదావరి జలాలను ఎంతో పవిత్రంగా కాపాడి తాగునీటి కోసం ఫిల్టర్ బెడ్ చెరువులు నింపేవారమని, ప్రస్తుతం ఆ జలాలు వ్యర్థ జలాలతో కలిసి హానికరంగా మారుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, తాతపూడి కృష్ణబాబు, బలుసు వాసు, గొల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మను దర్శించుకున్న దొరబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు దొరబాబుకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలపై పవన్‌కు వినతి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్థానిక హాలికన్ ట్రైమ్స్ క్లబ్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు వద్ధుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో వద్ధుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. పిల్లలు దూరప్రాంతాలలో ఉద్యోగాలు చేయడంతో ఒంటరిగా జీవిస్తున్నారన్నారు. వద్ధాప్యం కారణంగా ఆర్థిక సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలతో కూడా సతమతమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

అడబాలకు ఉత్తమ పురస్కారం

కాకినాడ రూరల్ : బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షునిగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా వాకర్స్ ఉత్తమ అధ్యక్షుడిగా అంతర్జాతీయ వాకర్స్ సంఘం అందించిన పురస్కారాన్ని పవన్ కళ్యాణ్ ద్వారా అడబాల అందుకున్నారు. స్థానిక హాలికాన్ ట్రైమ్స్ క్లబ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు అడబాల తెలిపారు. ఆరోగ్య సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహించినందుకు పురస్కారం లభించిందన్నారు.

వైసిపి విద్యా విభాగం అధ్యక్షునిగా అనిల్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్


కన్నబాబుతో అనిల్

వైసిపి కాకినాడ జిల్లా విద్యా విభాగం అధ్యక్షునిగా సర్పవరం గ్రామానికి చెందిన పూసల అనిల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఆయనను కలుసుకుని కతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైనమిక్ డైరెక్టర్ కురసాల కళ్యాణి కష్ణను నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, గాలి దేవర బాలాజీ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కురసాల కళ్యాణ కృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సారా రాజేష్, బొండాడ పండు, మాత వెంకటరమణ, దాసరి రామచంద్రరావు, జగన్, జి.రాజేష్, బన్ను, పూసల సత్యనారాయణ, ఇంజరపు నైస్, పి.నరేష్ బాబు పాల్గొన్నారు.

ఎంపిపి రాజ్యలక్ష్మి ఫిర్యాదుపై విచారణ

రౌతులపూడి : ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మిపై ఇటీవల తనపై ఆమె పార్టీ అయిన వైసిపికే చెందిన నాయకులు దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డిఎస్‌పి బి.అప్పారావు మంగళవారం విచారణ చేపట్టారు. దాడికి సంబంధించిన వివరాలను స్థానికులు, సాక్షులను అడిగి తెలుసుకున్నారు. దాడి జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని డిఎస్‌పి అప్పారావు తెలిపారు.

దొరబాబును కలిసిన ఎంఇఒలు

సామర్లకోట రూరల్ : కొత్తగా సామర్లకోట, పెద్దాపురంలో రెండో ఎంఇఒలుగా నియమితులైన పి.పుల్లయ్య, ఎన్ఆర్‌కె.చౌదరి మంగళవారం ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గం వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. సామర్లకోట క్యాంప్ కార్యాలయంలో వారు దొరబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జలజీవన్‌తో ప్రతి ఇంటికీ రక్షిత నీరు

ఆలమూరు : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి రక్షితనీరు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకొంటున్నామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డిఎల్‌వి.నరసింహారావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఆర్‌డబ్ల్యూస్ జెఇ ఎం.పోచమ్మ అన్నారు. జొన్నాడ గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన పథకం అమలుపై అవగాహనా సదస్సు వారు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముందుగా పథకం తీరుతెన్నులపై సమీక్షించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు పరిచేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో అరికట్ట వచ్చుని వారు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ఉపయోగించే నీటిని పరీక్షించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ డబ్ల్యూఎస్ టీం లీడర్ ఎన్.చిట్టిబాబు, చాంద్ ఎన్‌జిఒ భాస్కరరావు, కృష్ణ మోహన్, మాజీ సర్పంచ్ డి.దొరబాబు పాల్గొన్నారు.

నారుమడి, విత్తన శుద్ధిలో మెలకువలు అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రస్తుత సార్వా సీజన్‌లో వరి పండించే రైతులు నారుమడి తయారీలో, విత్తన శుద్ధిలో మెలకువలు పాటించాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ పి.మునిరామయ్య, డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు తెలిపారు. విత్తన శుద్ధి తర్వాతనే నాటాలన్నారు. కిలో విత్తనానికి కార్బన్డిజం 25 శాతం, మాన్కోజిబ్ 50 శాతం మిశ్రమానికి శిలీంధ్ర నాసిని రెండు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి కిలో విత్తనానికి పట్టించాలన్నారు. పొడి విత్తన శుద్ధికైతే శిలీంధ్ర నాసినిని నాలుగు గ్రాములు చొప్పున వినియోగించాలన్నారు. నారు మడిని 12 నుండి 15 రోజుల వ్యవధిలో మూడు దఫాలు దమ్ము చేసి చదును చేయాలన్నారు.

జన జాగృతి సభ విజయవంతానికి వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే జన జాగృతి సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. స్థానిక పెన్షన్ లైన్‌లో జన జాగతి సభ పోస్టర్‌ను జిల్లా నాయకులు వల్లూరి నాని ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ లక్ష్యాలను సాధించేందుకు సిద్ధం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిడిపి స్టాలిన్, వల్లూరి సత్యవతి, కొమ్ము చినబాబు, పైడిమల్ల జాషువా, నందిక చక్రం, ముప్పిడి భూలక్ష్మి, మిరియాల సాగర్, మల్లెల మహేష్, ఎండుగపల్లి రవికుమార్, వేలంగి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

ప్రజాశక్తి-కోటనందూరు


కొత్తూరులో పర్యటిస్తున్న యనమల దివ్య

రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని టిడిపి తుని నియోజకవర్గ ఇన్చార్జ్ యనమల దివ్య అన్నారు. మంగళవారం హెచ్.కొత్తూరులో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజా సమస్యలను వింటూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యనమల కష్ణుడు, యనమల శివరామకృష్ణ, పోలనాటి శేషగిరి, మోతుకూరి వెంకటేష్, కొండ్రు నాగేశ్వరరావు, సుర్ల లోవరాజు, ఉలికి సూరిబాబు, కె.నాగ సత్యనారాయణ, గాది వరహాల బాబు, రాంబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పాత పెద్దాపురంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబాన్ని మంగళవారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. అనంతరం ఆయన రూ.10 వేలు ఆర్థిక సాయంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక బొమ్మ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల నగదు, బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మల్లి బాబు, శ్రీధర్, అరవింద్ నాయుడు, జగత్ తేజ, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.